


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 5 నవంబరు 2022 శనివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 256





## ఎన్టీఆర్ జిల్లాలో

# ప్రభంజనం

## వైసిపి సైకోల్లారా.. ఖబడ్దార్...

## చిల్లర వేషాలు వేస్తే తాట తీస్తా!

చీకట్లో కాన్వాయ్‌పై వైసిపి మూకల రాళ్లదాడి: నిప్పులు చెరిగిన చంద్రన్న

4,5,6



9

వివేకను ఎవరు, ఎందుకు హత్యచేశారో

### జగన్‌కు ముందే తెలుసు

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



5

చీకట్లు రాళ్లు ఎందుకు జగన్ రెడ్డీ...

### నేరుగా రా తేల్చుకుందాం!

- వైసిపి మూకల దాడిపై లోకేష్ స్పందన



10

ఎన్నికలు ఎప్పుడొచ్చినా

### తెలుగుదేశం ప్రభంజనం ఖాయం!

- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్దన్

# మహాపురుషుడి మైలురాళ్లు




## విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు

భారతదేశ చలనచిత్ర పరిశ్రమ 100 సం॥
పూర్తి చేసుకున్న సందర్భముగా సి.ఎన్.ఎన్ - ఐ.బి.ఎన్ వారు
చేసిన సర్వే ప్రకారం 2013 లో "భారతదేశ ప్రఖ్యాత నటుడిగా"
53% ఓట్లతో అన్నగారు మొదటి స్థానంలో నిలిచారు.

ఎన్.డి.టి.వి సర్వే ప్రకారం "ప్రఖ్యాత ఆంధ్రుడిగా"
73% ఓట్లతో అన్నగారు మొదటి స్థానంలో నిలిచారు.

\- టి.డి జనార్ధన్



## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## గన్నవరంలో ఎన్ఐడీఎం సదరన్ క్యాంపస్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్
డిజాస్టర్ మేనేజ్‌మెంట్
సదరన్ క్యాంపస్‌ను
2018లో నెలకొల్పారు
మన చంద్రన్న

\- టి.డి. జనార్ధన్


బాల బాలికలను
దేశభక్తి పూరితులైన
మంచి నడవడి,
ఉన్నత విద్యా విశేషాలు కలిగిన
ఆదర్శ పౌరులుగా
తీర్చిదిద్దాలన్నది నా సంకల్పం.
#100YearsOfNTR #NTRLivesOn


మైనారిటీ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి జగన్‌రెడ్డి ?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : మౌజన్‌లకు రూ.5 వేలు
121
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
టీడీపీ ఇచ్చిన రూ.3 వేలు తప్ప ఒక్క రూపాయి అదనంగా ఇవ్వలేదు. అదికూడా 6 నెలలకోసారి చెల్లింపు
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

# జగన్‌రెడ్డీ... ఎన్నికల తర్వాత నీకు జైలుఊచలే

- నీ పార్టీ కూడా బంగాళాఖాతంలో కలవడం ఖాయం
- వైసిపి సైకోల్లారా... ఖబడ్దార్... చిల్లరవేషాలు వేస్తే తాటతీస్తా!
- అరాచకపాలనపై పోరాటానికి ఇంటికొకరు కదిలిరండి
- నందిగామ సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - ఎన్టీఆర్ జిల్లా)

వైసిపి సైకోల్లారా ఖబడ్దార్... చిల్లర వేషాలు వేస్తే తాటతీస్తా... బీ కేర్ ఫుల్ మేం అసమర్థులం కాదు... చట్టాన్ని గౌరవిస్తూ సంయమనం పాటిస్తున్నాం... తప్పుడు చేష్టలు మానుకోకపోతే మీ అంతుచూస్తామం టూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిప్పులు చెరిగారు. శుక్రవారం సాయంత్రం బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా చంద్ర బాబునాయుడు నందిగామలో పర్యటిస్తున్న సమయం లో ఓ వైసిపి సైకో చంద్రబాబునాయుడుపైకి బలంగా రాయి విసిరారు. అయితే అది గురితప్పి ఆయన పక్కన ఉన్న చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుబాబుకు తగలింది. మధుకు తీవ్ర రక్తస్రావం కావడంతో చంద్ర బాబు వ్యక్తిగత వైద్యులు ఆయనకు ప్రథమ చికిత్స చేశారు. అనంతరం నందిగామ సభలో చంద్రబాబు నాయుడు ఆగ్రహోద్రుడవుతూ ఇక్కడ కొందరు వైసిపి రౌడీలున్నారు... వాళ్లు జేబుల్లో రాళ్లు పెట్టుకొని తిరుగుతున్నారు.. అటువంటి వారుంటే వారు చెయ్యి పైకిలేవకుండా చేయాలని పిలుపునిచ్చారు. దరిద్రులు, చేతగానివారు, పనికిరాని దద్దమ్మలు చేసే పని రాళ్లు విసరడం. వైసిపి సైకోలు దొంగలమాదిరి వచ్చి రాయి వేస్తే మా సెక్యూరిటీ ఆఫీసర్‌కు రక్తం వచ్చింది. కృష్ణా జిల్లాలో ఇటువంటి కుసంస్కృతి ఎక్కడైనా ఉందా? తాము రాజకీయంగా పోరాటం చేశామేతప్ప ఇటు వంటి చిల్లర పనులు చేయలేదన్నారు. జగన్‌రెడ్డికి నేరుగానే వార్నింగ్ ఇస్తున్నా... పులివెందుల రాజకీ యాలు చేయొద్దు. పవన్ చెప్పుచూపిస్తాడా అంటున్నా రు. నీ లాంటి నీచులకు ఏం చూపించాలంటూ నిప్పు లు చెరిగారు. నందిగామ సభలో చంద్రబాబు నాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

## నవరత్నాలు కావవి... నవద్రోహాలు!

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నవరత్నాల పేరుతో పత్రికల్లో ఫుల్ పేజీ ప్రకటనలు ఇచ్చుకుంటున్నాడు. వాస్తవానికి అవి నవరత్నాలు కాదు... నవద్రోహాలు. టిడిపి నేతలుగానీ, కార్యకర్తలు గానీ బయటకు రాకుండా చేసి పబ్బం గడుపుకోవాలన్నదే వైసిపి ప్లాన్. ఒంగోలులో నిర్వహించిన మహానాడు సందర్భంగా టిడిపి కేడర్ లో ఆవేశం కట్టలు తెంచుకుంది. బస్సులు ఇవ్వకుండా అడ్డుపడ్డారు. కేడర్ టూవీలర్స్ పైన, కాలినడకన లక్షల సంఖ్యలో సభాప్రాంగణానికి చేరుకున్నారు. నందిగామలో ఇప్పుడు కేడర్ లో చూస్తున్న ఉత్సాహం గతంలో ఎప్పుడూ చూడలేదు. 40ఏళ్లలో తొలిసారి చూస్తున్నా. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 40నెలల్లో అన్ని ధరలూ విపరీతంగా పెరిగాయి. టిడిపి హయాంలో ఉచితంగా లభించే ఇసుక ట్రాక్టర్ ఇప్పుడు 10వేలు, ఇక్కడ ఒక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇసుక దొంగలుగా మారారు. వారి దోపిడీ కారణంగా మట్టి, కొండలను గుండుకొట్టించేశారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రతనెలా సాలా ప్రజలనుంచి 2వేలకోట్ల చొప్పున దోచుకుంటున్నారు. రాష్ట్రంలో అతిపెద్దది ఇసుక కుంభకోణం. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగాయి. కరెంటు, ఆర్టీసి రేట్లు పెరుగుతూనే ఉన్నాయి. గతంలో 300 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు వెయ్యి వస్తోంది.

## ప్రజల ప్రాణాలంటే లెక్కలేని జగన్!

ముఖ్యమంత్రి జగన్ కు ప్రజల ప్రాణాలంటే లెక్కలేదు. నిన్న అనంతపురం జిల్లాలో తీగలు తెగిపడి ఆరుగురు చనిపోతే జగన్ రెడ్డిలో చలనం లేదు. నాటకాల రాయుడ్ని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నాడు. 175కి 175 వస్తాయని ప్రగల్భాలు పలుకుతున్నారు. జగన్ రెడ్డీ... నువ్వు ఇప్పుడు చేస్తున్న అరాచకాలకు ఎన్నికల తర్వాత నువ్వు ఉండేది జైలులోనే. నీ పార్టీ బంగాళాఖాతంలో కలవడం ఖాయం. వైసిపి అధికారంలోకి వచ్చాక ఈ రాష్ట్రంలో పేదలు కడుపునిండా తిండితింటున్నారా? అప్పులు లేకుండా రోజు గడపగలుగుతున్నారా? సంవత్సరానికి ఒక్కో కుటుంబంపై లక్షరూపాయల భారం పడుతోంది. ఆయన ఇచ్చేది గోరంత, దోచుకునేది కొండంత. ఇంకా ఎంతకాలం జనాన్ని మోసం చేస్తారు? ఒక పక్క కుంభకోణాలు చేస్తూ మరోపక్క ధరలు పెంచుతున్నారు. బటన్ నొక్కి ఏదో చేస్తున్నానని జనాన్ని నమ్మబలుకుతున్నారు. సాక్షి పేపర్ లో ఫుల్ పేజీ ప్రకటనలతో ఆయన ఖజానాకే ఆదాయం వెళ్తోంది తప్ప సామాన్యులకు ఒరిగేదేం లేదు. నీ మాటలు నమ్మడానికి సిద్ధంగా లేరు.

## అర్ధరాత్రి గోడలు దూకుతున్న పోలీసులు

రాష్ట్రంలో ఇప్పుడు ఎవరైనా స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి ఈరోజు రాష్ట్రంలో ఉందా? సోషల్ మీడి యాలో పోస్టు పెట్టడం నేరమా? అటువంటి కేసులకు సిఐడికి ఏం పని? సోషల్ మీడియా కేసులు పెడితే బెదిరిస్తున్నారు. రాష్ట్రంలో ఎవరూ ప్రశాంతంగా నిద్ర పోయే పరిస్థితులు లేవు. పోలీసులకు రాత్రి గోడలు దూకడం అలవాటైంది. నేను ఇలాంటి పోలీసులను ఎప్పుడూ చూడలేదు. మళ్లీ అధికారంలోకి వస్తా. అన్ని గుర్తు పెట్టుకుంటా. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఎవరినీ వదలిపెట్టను. 2సెంట్లకు నాలా అనుమతి లేదని అయ్యన్నను తప్పుడుకేసులు పెట్టిన మీరు తప్పించుకోలేరు. అలాగైతే కొండలు తవ్వేసిన వాడిని ఏమనాలి? నదుల్లో ఇసుక మాయం చేసిన వాడికి, ఖాళీ స్థలాలు కబ్జాచేసిన వాడికి ఏ శిక్షవేయాలి? నీతి, నిజాయితీ లకు మారుపేరు టిడిపి. అవినీతి, అరాచకాలే పునాదులుగా ఏర్పడిన పార్టీ వైసిపి. నేను ఇటువంటి వీధి రౌడీలకు భయపడతానా? 24 క్లేమోర్ మైన్లకే భయపడలేదు. మతవిద్వేషాలను రెచ్చ గొట్టారు. రాయలసీమలో ముఠాలను, హైదరాబాద్ లో మతకల్లోలాలను అణచిన పార్టీ. ఈ రోజు రాష్ట్రం లో ఆడపిల్లలకు రక్షణ ఉందా? తెలుగుదేశం పార్టీ కేడర్ ఇంటికొకరు ప్రజాపోరాటానికి రండి. ఎన్ని కేసులు పెడతారో చూద్దాం. మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది. మీరు మీ కుటుంబం ఆనందంగా, ప్రశాంతంగా నిద్రపోవాలంటే టిడిపి జెండా ప్రతి ఇంటిపై రెపరెపలాడాలి. ఈ రాష్ట్రాన్ని కాపాడటం నా ఒక్కడి బాధ్యత కాదు... మీ అందరిపైనా ఉంది.

## రాష్ట్రమంతా ఫ్యాక్షన్ రాజకీయం చేయాలని కుట్ర

రాజకీయ లబ్ధికోసం బాబాయ్‌ని లేపేసి నారా సుర రక్తచరిత్ర అని సాక్షిపేపర్‌లో రాశారు. నీ ఆట లు సాగవు... సాగనంపేరోజులు వచ్చాయి. కోడి కత్తి డ్రామా నాయకుడు, బాబాయ్ గొడ్డలి పోటును గుండెపోటుగా చెప్పిన నాటకాల రాయుడు ఏదేదో మాట్లాడుతున్నాడు. ఇక ఆయన మాయమాటలు నమ్మే పరిస్థితుల్లో జనం లేరు. తన పర్యటనలో ఎక్కడ చూసినా యువతలో ఉత్సాహం ఉరకలేస్తోం ది. టిడిపిలో యువతదే భవిష్యత్తు... పోరాటానికి సిద్ధం కావాలి. ప్రతిఒక్కరూ టిడిపి జెండా పట్టాలి. మీ బంగారు భవిష్యత్తు టిడిపి వల్లే సాధ్యం. దుర్మార్గుడు జగన్‌రెడ్డి పాలనలో పిల్లలకు భవిష్యత్తు ఉంటుందా? జగన్‌రెడ్డి పులివెందుల రాజకీ యం రాష్ట్రమంతా చేయాలని చూస్తున్నారు. టిడిపి నేతలపై తప్పుడు కేసులుపెట్టిస్తారా, శాశ్వతంగా మన పిల్లలను భవిష్యత్తు నాశనం చేస్తారు. జగన్‌రెడ్డి కరు దుగట్టిన నేరచరితుడు. రాజకీయం కోసం ఎంతకైనా తెగించే ఫ్యాక్షన్ మన స్వత్వంగల నీచప్రవృత్తి గల నేత. వైసిపి అరాచకా లను టిడిపి శ్రేణులు ధైర్యంగా ఎదురొంటూ ముందుకు సాగాలి.

## చీకట్లో రాళ్లు ఎందుకు జగన్ రెడ్డీ...

# నేరుగా రా తేల్చుకుందాం!

**చంద్రబాబు కాన్వాయ్ పై వైసిపి మూకల దాడికి లోకేష్ స్పందన**



అమరావతి (చైతన్యరథం), నవంబర్ 4: ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పై వైసీపీ రౌడీ మూకల దాడిని తెలుగుదేశం యువనేత నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. చీకట్లో రాళ్ల దాడి చేసే దుస్థితికి తాడేపల్లి ప్యాలెస్ పిల్లి జగన్ రెడ్డి దిగజారిపోయాడు. చీకట్లో దొంగ దెబ్బ ఎందుకు, దమ్ముంటే మా ముందుకు వచ్చి నిలబడు... నేరుగానే తేల్చుకుందాం. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి. దాడికి పాల్పడిన వైసిపి రౌడీలని శిక్షించాలి. దాడిలో గాయపడిన సిఎస్ఓ మధు గారు త్వరగా కోలుకోవాలని లోకేష్ ఆకాంక్షించారు.

### నీ ధీమా అదేనా జగన్ రెడ్డీ?

వై నాట్ 175 స్లోగన్ వెనక ధీమా ఇదేనా జగన్ రెడ్డీ? ఓటుకు 5 వేలు "సెపరేటు" పెట్టి కుప్పం మున్సిపాలిటీని గెలిచినట్టే రాష్ట్రం అంతా అక్రమాల దూలు వట్టారు. చివరికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ దొంగ ఓట్లనే నమ్ముకున్న దొంగ ముఖ్యమంత్రి గుట్టు మరోసారి రట్టు అయ్యిందని టిడిపి యువనేత నారా లోకేష్ ఎద్దేవా చేశారు. వచ్చే ఏడాది జరగనున్న తూర్పు, పశ్చిమ రాయలసీమ నియోజకవర్గాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం టీచర్లు కాని వారిని, అర్హత లేని వారిని ఓటర్లుగా వైసీపీ నేతలు చేరుస్తున్నారు. దొంగల పార్టీ వైసీపీకి చెందిన వారిని ఓటర్లుగా చేర్చుకోలేదనే కక్షతో అనంతపురం, నెల్లూరు టీచర్లని బదిలీ చేసి పోస్టింగ్ కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారు జగన్ రెడ్డి. ఎన్నికల కమిషన్ తక్షణమే జోక్యం చేసుకుని దొంగ టీచర్ల ఓట్లు చేర్పులను అడ్డుకోవాలి. అక్రమాలకి సహకరించలేదనే అక్కసుతో బదిలీ చేసిన టీచర్లని యథాస్థానంలో పోస్టింగ్ ఇవ్వాలి.

### గుంతలు పూడ్చలేరు కానీ ఇళ్లు కూలుస్తారు!

రోడ్లపై గుంతలు పూడ్చలేని వైసిపి ప్రభుత్వం రోడ్డు విస్తరణ పేరుతో పేదల ఇళ్ళు కూల్చడం విడ్డూరంగా ఉందని నారా లోకేష్ పేర్కొన్నారు. జగన్ జేసీబీలు పేదలు రెక్కల కష్టంతో నిర్మించుకున్న ఇళ్లను నేలమట్టం చేస్తున్నాయి. మంగళగిరి నియోజకవర్గంలో సీఎం ఇంటి పక్కన పేదల ఇళ్ళ కూల్చివేతతో మొదలైన విధ్వంసం కొనసాగుతూనే ఉంది. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ఇళ్ళు కూల్చడం ఎమ్మెల్యే ఆర్కేకి వ్యసనంగా మారిపోయింది. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పేదల ఇళ్ళు కూల్చారు. ఇప్పుడు కనీస సమాచారం ఇవ్వకుండా రోడ్డు విస్తరణ పేరుతో గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నా తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామంలో ఇళ్ళు కూల్చడం దుర్మార్గం. ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు లోకేష్ పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లాలో

# చంద్రన్న ప్రభంజనం!

- రాత్రి 11గంటలైనా కదలని జనం
- ఊరూరా ఎదురేగి జన నీరాజనాలు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి-ఎన్టీఆర్ జిల్లా)

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ, జగ్గయ్యపేటల్లో నిర్వహించిన రోడ్ షోలకు జనం పోటెత్తారు. చంద్రబాబునాయుడు తమ ప్రాంతాలకు వస్తున్న విషయాన్ని తెలుసుకున్న ప్రజలు ఆయనను చూసేందుకు రోడ్లవెంట బారులు తీరారు. నిర్ణీత సమయానికంటే 3గంటల ఆలస్యంగా రాత్రి 11గంటలకు అధినేత జగ్గయ్యపేటకు చేరుకున్నప్పటికీ ప్రజలు తాము నిలబడిన ప్రాంతాలనుంచి కదల్లేదు. మేళతాళాలు, టపాసులు పేలుస్తూ కార్యకర్తలు చంద్రన్న కాన్వాయ్ కి ఎదురేగి స్వాగతం పలికారు. అధినేతను చూసిన ఆనందంలో కేరింతలు కొడుతూ డ్యాన్సులు చేశారు. ఉప్పెన మాదిరి తరలివస్తున్న జనాన్ని చూసి అధినేత పులకించి పోయారు. ప్రజలనుంచి వస్తున్న స్పందనతో ఆయన ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తన 40ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజలనుంచి ఇంత భారీస్పందన ఇదివరకెన్నడూ చూడలేదని నందిగామ సభలో చంద్రబాబునాయుడే స్వయంగా చెప్పారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాలనపై ప్రజలు ఎంతగా విసిగిపోయారన్నది చంద్రబాబునాయుడు టూర్ కు లభించిన స్పందనను బట్టే తెలుస్తోంది. ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైసిపికి జనం గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధమయ్యారు. నాయకులంతా అధినేత కాన్వాయ్ వెంట రావడం తప్ప ఎక్కడా జన సమీకరణ జరగలేదు. కార్యకర్తలు, ప్రజలు ఎవరికి వారు రోడ్లపైకి వస్తున్నారు. రాక్షసపాలనతో విసిగిపోయిన జనానికి చంద్రన్న ఆశాకిరణంలా కన్పిస్తున్నారు. చంద్రన్న ఏం చెబుతారా అని జనం ఆసక్తిగా సభ ముగిసేవరకు ఎదురుచూస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా సునామీలా ప్రజాగ్రహం వెల్లువెత్తి వైసిపి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించడానికి జనం సిద్ధంగా ఉన్నారు. చంద్రబాబునాయుడు సభలకు వయసుతో సంబంధం లేకుండా ఆరేళ్ల పసిపాపనుంచి 70ఏళ్ల ముసలివారి వరకు రోడ్ల వెంట గంటల తరబడి ఎదురుచూడటమే ఇందుకు నిదర్శనంగా చెప్పొచ్చు.


## చంద్రన్న కాన్వాయ్ పై వైసిపి మూకల రాళ్లదాడి

### సిఎస్ ఓ మధుకు గాయాలు

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 4: బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం నందిగామ చేరుకున్న అధినేత పర్యటనకు కనీవినీ ఎరుగనిరీతిలో జనం నుంచి లభించిన స్పందన చూసి వైసిపి మూకలకు మైండ్ బ్లాంక్ అయింది.

ఏవిధంగానైనా సభను భగ్నం చేయాలన్న ఉద్దేశంతో వైసిపి సేడీఎం బ్యాచ్ కి చెందిన ఒకడు జనంనుంచి రాయి విసిరాడు. అయితే ఆ సమయంలో ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారమే వైసిపి రౌడీలు విద్యుత్ సరఫరాను నిలిపివేయించారు.

చీకట్లో నుంచి రాయి పడటంతో ఎవరు వేశారో భద్రతాసిబ్బంది గుర్తించలేకపోయారు. ఈ ఘటనలో చంద్రబాబునాయుడు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుబాబుకు గడ్డంకింద గాయమై రక్తస్రావమైంది. చంద్రబాబునాయుడు వ్యక్తిగత వైద్యసిబ్బంది వెంటనే మధుకు ప్రథమ చికిత్స చేశారు. దాడి జరిగిన వెంటనే చంద్రబాబునాయుడు వ్యక్తిగత భద్రతా సిబ్బంది అలర్ట్ అప్రమత్తమైంది.



# ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధం!

- చెత్తపై పన్నేసిన చెత్త ప్రభుత్వమిది
- అమరావతిలో 2లక్షలకోట్ల సంపద తగలెట్టేశాడు
- రాష్ట్రానికి పట్టిన శనిగ్రహం జగన్ రెడ్డి
- టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నక్యాంటీన్లు
- జగ్గయ్యపేటలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - ఎన్టీఆర్ జిల్లా)

రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నామని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి జగ్గయ్యపేటలో నిర్వహించిన రోడ్‌షో అధినేత మాట్లాడుతూ వీరోచితంగా పోరాడుదాం... రాష్ట్రాన్ని కాపాడుకుందామని పేదరేడు పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు ప్రత్యేకకార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు ఇచ్చింది టీడీపీ. బీసీలలో ఉన్న 140కులాలను పైకి తీసుకువచ్చే బాధ్యత తనదని చంద్రబాబునాయుడు అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్ సిలకు సంబంధించి నాడు ఉన్న 28పథకాలు రద్దు చేశారు. ఇంతటి తీరని ద్రోహం చేసిన జగన్ రేపు ఎన్నికల్లో జగన్ 6 వేలు పదివేలు ఇస్తాను అంటాడు... ఓటు వేస్తారా అనిప్రశ్నించారు. జగ్గయ్యపేట బహిరంగసభలో చంద్రబాబునాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే..!

## అన్నింటా బాదుడే బాదుడు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నింటిపై బాదుడే బాదుడు పరంపర కొనసాగుతోంది. కరెంట్ బిల్లుల నుంచి ఇంటి పన్నుల వరకు అన్నీ పెంచారు. చెత్తపైనా పన్ను వేస్తున్న చెత్త ప్రభుత్వం ఇది. ఇసుక దోపిడీతో స్థానిక ఎమ్మెల్యే అక్రమార్జన చేస్తున్నాడు. ఆడబిడ్డల మంగళసూత్రాలు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన జగన్‌కు సిఎంగా ఉండే హక్కు ఉందా? కాలేజీ ఫీజులు నేరుగా కాలేజీలకు కట్టకపోవడం వెనుక కూడా జగన్ అక్రమార్జన వ్యూహం ఉంది. అన్న క్యాంటీన్ ఏం పాపం చేసిందని రద్దు చేశాడు. మళ్లీ టిడిపి ప్రభుత్వం రాగానే అన్నా క్యాంటీన్ పెడతాం. నాడు 200 పెన్షన్ టిడిపి ప్రభుత్వం పెంచి... తగ్గిపోయేది నాటికి 2000 అయ్యింది. టిడిపి వచ్చి ఉంటే 3000 అయ్యేది. జగన్ కు 175 రావడం కాదు, ఎన్నికల అనంతరం జగన్ జైలుకు వెళ్లడం ఖాయం. వైసిపి బంగాళాఖాతంలో కలిసి పోతుంది.

## పేదలు కడుపునిండా తినే పరిస్థితి లేదు

రాష్ట్రంలో ఈ ప్రభుత్వ పాలనతో పేదలు తిండి తినే పరిస్థితి లేదు, రైతులు తీవ్రంగా నష్టపోయారు... మిరపపంటకు 3500 ఎకరాలు ఇక్కడ దెబ్బతింటే... కనీసం పరిహారం ఇవ్వలేదు. ధాన్యం డబ్బులు కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి ఏంటి? ఈ ప్రభుత్వం ఒక్క రైతుకు ఒక్క సబ్సిడీ ఇవ్వలేదు. మన హయాంలో ట్రాక్టర్లు, డ్రిప్ పరికరాలు ఇచ్చాం. వ్యవస్థలు కుప్ప కూలడం వల్లనే రాష్ట్రంలో విద్యుత్ ప్రమాదాలు పెరిగాయి. పులివెందులలో బస్ స్టాండ్ కట్టలేని సిఎం మూడు రాజధానులు కడతారా? రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన సిఎం జగన్‌రెడ్డి. నాడు నేను కట్టిన హైటెక్ సిటీ తరువాత వచ్చిన వైఎస్ఆర్ కూలగొట్టి ఉంటే ఈ రోజు ఇంత నగరం అయ్యేదా? అమరావతిని కూడా ఆ స్థాయి నగరం చెయ్యాలి అనుకున్నా. అంతా అమరావతిలో ఉద్యోగాలు చేసుకోవాలి అని కలలుగన్నాను. జగన్ రెడ్డి అమరావతిలో 2 లక్షల కోట్ల సంపద తగలబెట్టారు. 70 శాతం పూర్తి అయిన పోలవరం పూర్తి అయ్యి ఉంటే మంచి ప్రయోజనాలు ఉండేవి. పోలవరాన్ని ఈ సిఎం గోదావరిలో ముంచేశాడు.


## జాబ్ క్యాలెండర్ ఎక్కడ?

అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిఏటా క్రమం తప్పకుండా జాబ్ క్యాలెండర్ ఇస్తానని నిరుద్యోగులకు ఎన్నికల సమయంలో మాటమూటలు చెప్పాడు. యువతకు ఉద్యోగాలు ఇచ్చాడా... జాబ్ క్యాలెండర్ ఉందా... ఇచ్చింది వాలంటీర్ ఉద్యోగం. ఈ ముఖ్యమంత్రి హయాంలో యువతకు ఉద్యోగాలు రావు. మళ్లీ ఉద్యోగాలు రావాలి అంటే టిడిపి అధికారంలోకి రావాలి. మళ్లీ వైసిపి వస్తే పిల్లల భవిష్యత్ అంధకారమే. జగన్ నాడు నేడు అన్నాడు. 6 వేల స్కూళ్లు మూసేశాడు. ఇంగ్లీషు మీడియం అని చెప్పి చివరికి స్కూళ్లే మూసేశాడు. నా హయంలో తెచ్చిన ప్రతిష్టాత్మక యూనివర్సిటీలకు ఈసిఎం కనీసం రోడ్డు వెయ్యలేదు. అభివృద్ధి లేకపోతే సంపద సృష్టి ఎలా జరుగుతుంది. పేదలకు ఎలా మేలు జరుగుతుంది? దీనికి జవాబు చెప్పుజగన్ అని అడుగుతున్నా? రాష్ట్రంలో సమృద్ధిగా వనరులు ఉన్నా...అల్లుడి నోట్లో శని ఉంది. ఆ శని జగన్ రెడ్డే? రాష్ట్రంలో వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు ఇసుక వ్యాపారం చేస్తారు. ప్రశ్నిస్తే బూతులు తిడతారు.

## టిడిపి నేత అయ్యన్నపై తప్పుడు కేసులు

వందల ఎకరాలు భూములు దానం చేసిన అయ్యన్న కుటుంబంపై రెండు సెంట్ల భూమిలో అనుమతి తీసుకోలేదని కేసుపెట్టారు. టిడిపి నేత అయ్యన్న పై కక్ష తీసుకోవాలని తప్పుడు కేసు పెట్టారు. తప్పు చేసిన సిఐడి అధికారులను వదిలేది లేదు. అందరినీ బోను ఎక్కిస్తాను, ఇక్కడ ఉన్న పోలీసులు చెప్పాలి...మీకు జీతాలు వస్తున్నాయా.... బకాయిలు వస్తున్నాయా? జగన్ బటన్ నొక్కుతా అంటున్నాడు కదా...పోలీసుల బకాయిల బటన్ ఎందుకు నొక్కడం లేదు. రాష్ట్రంలో ఉద్యోగస్తులు కూడా భయపడుతున్నారు. పవన్ కళ్యాణ్ బాధతో చెప్పు తీసుకుని చూపించాలి. బాధ కలిగి పవన్ అలా చేశాడు. మరి ఏం చెయ్యాలి వీరిని. కుప్పం 2రోజే నా మీటింగ్ కు అడ్డంకులు సృష్టించారు, 70 మంది టిడిపి కార్యకర్తలు, నేతలపై కేసులు పెట్టారు. కార్యకర్తల కోసం మొదటి సారి జైలుకు వెళ్లాను. ప్రజా స్వామ్యం కోసం నా కుప్పం తమ్ముళ్లు జైలుకు వెళ్లారు. మనపై తప్పుడు కేసులు పెట్టే పోలీసులపైనా ప్రైవేటు కేసులు పెడతాం. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ వస్తుందా... ఆరోగ్యశాఖ పడకేసిందా లేదా? కాకినాడలో ఆయుద్ర అనే మహిళ ఆరోగ్య శ్రీ ద్వారా కూతురు వైద్యం చేయించుకోలేకపోయింది. సిఎంను కలిసే అవకాశం లేక... చివరికి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. నన్ను అనేక సందర్భాల్లో అడ్డుకునే ప్రయత్నం చేశారు. నా ఇంటి గేటుకు తాళ్లు కట్టారు. సోషల్ మీడియాకు...సిఐడికి ఏంటి సంబంధం.. వాళ్ల కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు.




ఎన్టీఆర్ జిల్లాలో
జనసంద్రం

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలుగుదేశం ప్రభంజనం ఖాయం!

● టీడీపీ గెలుపుతోనే అందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ● తెలుగుజాతి గుండెల్లో చెరగని సంతకం అన్న ఎన్టీఆర్

● టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్ ● బహ్రెయిన్‌లో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు



బహ్రెయిన్: రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి రాక్షసపాలనను అంతమొందించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలుగుదేశంపార్టీ ఘనవిజయం సాధించి చంద్రబాబునాయుడు అధికారపగ్గాలు చేపడతారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ సాధించే విజయం తెలుగుదేశం చరిత్రలో మైలురాయిగా నిలవబోతోందని అన్నారు. బహ్రెయిన్ లో శుక్రవారం జరిగిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కార్యక్రమానికి టీడీ జనార్దన్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ఎన్ ఆర్ఐ టీడీపీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రావి రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. బహ్రెయిన్ టీడీపీ అధ్యక్షుడు రఘునాథబాబు నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీ జనార్దన్ మాట్లాడుతూ... 1982లో ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారం చేపట్టి చరిత్ర సృష్టించారని, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తెలుగుదేశం ప్రస్థానం సువర్ణాక్షరాలతో లిఖించదగినదని అన్నారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న లక్ష్యంతో 2కిలోల బియ్యం నుంచి పక్కాగృహాల నిర్మాణం, పెన్షన్లు, మహిళలకు ఆస్తిలో సమానహక్కు వంటి విప్లవాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టిన ఘనత అన్న ఎన్టీఆర్ కే దక్కుతుందని అన్నారు. ప్రజలకు పాలనను చేరువచేసేందుకు అప్పటివరకు ఉన్న తహసీల్దార్ వ్యవస్థను రద్దుచేసి మాండలిక వ్యవస్థను ప్రవేశపెట్టారని చెప్పారు. ప్రపంచ చరిత్రలో క్రీస్తుపూర్వం, క్రీస్తు శకం మాదిరిగా ఏపీ చరిత్రను టీడీపీకి ముందు, టీడీపీ ఆవిర్భావం తర్వాత అని చెప్పుకునే విధంగా ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందించారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జొన్న అంబలితో బతుకుబండి లాగిస్తున్న ఓ నిరుపేద కుటుంబాన్ని చూసి చలించిన ఎన్టీఆర్ కిలో 2రూపాయల బియ్యం పథకం ప్రవేశపెట్టారు. నేడు ప్రపంచవ్యాప్తంగా అన్నిదేశాలు ఆరోగ్య భద్రత గురించి మాట్లాడుతున్నాయి, ఇందిరాగాంధీ పేదవాళ్లకు పూరిగుడిసెలు ఇచ్చి గరీబీ హటావో నినాదం అందుకుంటే... పక్కా ఇళ్లు ఎందుకు కట్టకూడదని ఆలోచించి, ఆరోజుల్లో 5లక్షల ఇళ్లు కట్టించిన మహనీయుడు ఎన్టీఆర్. ఆ పథకాన్నే ఈరోజు పీఎంఏవైగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. రాజకీయాల్లో కేపిటలిజం, కమ్యూనిజం, సోషలిజం ఉన్నాయి. మీరు ఏ ఇజాన్ని అనుసరిస్తారని అప్పట్లో విలేకరులు ప్రశ్నించగా, తాను హ్యూమనిజాన్ని నమ్ముతానని చెప్పిన మహోన్నతుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. రైతులకు 50రూపాయలకే హార్స్ పవర్ విద్యుత్, 5శాతం వడ్డీ రాయితీతో రుణాలు,సింగిల్ విండో ద్వారా ఎరువులు, పురుగుమందులు అందజేసి అన్నదాతకు వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. దేశంలో నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన మొదటి నేత ఎన్టీఆర్, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు రాయలసీమలో గాలేరు నగరి,హంద్రీనీవా, ఉత్తరాంధ్రలో మద్దువలస, నెల్లూరులో కండలేరు, తెలంగాణాలో శ్రీరామ్ సాగర్ వంటివి నిర్మించారు. శ్రీశైలం, కుడి ఎడమ కాల్వలతో లక్షలాది ఎకరాలకు సాగునీరందించారని తెలిపారు. ఆడపడుచులకు ఆస్తిలో సమానహక్కు కల్పించి వారి హృదయాల్లో అన్నగా చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.

### నవశకానికి నాందిపలికిన దార్శనికుడు చంద్రన్న

ఒక దుష్టశక్తినుంచి పార్టీని కాపాడుకునేందుకు అనివార్య పరిస్థితుల్లో 1995లో ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తూనే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో నూతన ఒరవడి సృష్టించారని టీడీ జనార్దన్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం ద్వారా యువతకు లక్షలాది ఉద్యోగాలు, రాష్ట్రంలో తొలిసారిగా మహిళలకు 16లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. సంపద సృష్టించడం ద్వారా ఏవిధంగా రాష్ట్రాభివృద్ధి చేయవచ్చో చేసి చూపించారు. 66ఏళ్ల ఏపీ చరిత్రలో 20మంది ముఖ్యమంత్రుల హయాంలో 22వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఒక్క చంద్రబాబు హయాంలో 15వేల మెగావాట్లు ఉత్పత్తి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటపట్టించారు. ప్రస్తుత సిఎం జగన్ రెడ్డి పాలనలో ఒక్క మెగావాట్ కూడా అదనంగా ఉత్పత్తి చేయలేదు. ఎడారి జిల్లాగా పేరొందిన అనంతపురంలో కియా పరిశ్రమను ఏర్పాటుచేసి వేలాది ఉద్యోగావకాశాలు కల్పించారు. దీంతోపాటు రాయలసీమ జిల్లాల్లో డిక్సన్, ఫాక్స్ కాన్, సెల్ కాన్, అపోలో టైర్స్, క్యాడ్ బరీస్ వంటి పరిశ్రమల ఏర్పాటుద్వారా ఉద్యోగావకాశాలు కల్పించి వలసలను నివారించారు. అమరావతిలో అంతర్జాతీయ స్థాయి రాజధానిని నిర్మించేందుకు ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా ల్యాండ్ పూలింగ్ విధానంలో ప్రభుత్వంపై పైసా భారం పడకుండా 33వేల ఎకరాల భూమి సేకరించారు, ఇది ప్రపంచచరిత్రలోనే రికార్డు. వనరుల సృష్టి, ఉద్యోగాలు, సంపద సృష్టి కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించారని అన్నారు. ఎంప్లాయ్ మెంట్, వెల్త్ క్రియేషన్, చంద్రబాబునాయుడు విజన్ వల్లే సాధ్యమైంది. 40నెలల జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లింది. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టి అభివృద్ధిపథంలో నడిపించడం ఒక్క చంద్రబాబు వల్లే సాధ్యం. రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం చారిత్రక అవసరమని టీడీ జనార్దన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ, బహ్రెయిన్ టీడీపీ అధ్యక్షుడు రఘునాథబాబు, టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ కన్వీనర్ హరిబాబు, బహ్రెయిన్ టీడీపీ ఉపాధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి ఏవి రావు, ట్రెజరర్ బొల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# వైఫల్యాలు గుర్తించిన ప్రతిసారీ జగన్‌లో పెరిగిపోతున్న ఫ్రస్టేషన్

- కబ్జాలు, షర్మిల, రైతు పాదయాత్ర ముప్పేట దాడి
- లక్షల ఎకరాలు దోచిన జగన్‌రెడ్డి అండ్ కో
- వేల ఎకరాలు దానం చేసిన అయ్యన్నపై 2 సెంట్ల అక్రమణ కేసా?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు



అమరావతి, నవంబరు 4(చైతన్యరథం): ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలు గుర్తించిన ప్రతిసారి జగన్ రెడ్డిలో ఫ్రస్టేషన్ పెరిగిపోతోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యధాతథంగా... ప్రజల్లో పార్టీ పరిస్థితి దిగజారిపోతోందని భయం వచ్చినప్పుడల్లా ఏదో ఒక విషయంలో హడావుడి చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రయత్నించడం అలవాటుగా మారిపోయింది. అయ్యన్న పాత్రుడి విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు అత్యంత దుర్మార్గం, వివేక హత్య విషయంలో వైఎస్ షర్మిల ఇచ్చిన వాంగ్మూలం ప్రజల్లో చర్చకు దారి తీసింది. షర్మిల వ్యాఖ్యలు ప్రజల్లోకి వెళ్లకుండా ఉండేందుకు అడ్డగోలు పనులకు దిగుతున్నారు. రాజ్యాంగం,చట్టం,ప్రజాస్వామ్యం అనేవి ఉన్నాయనే విషయాన్ని జగన్‌రెడ్డి కనీసం గుర్తించడం లేదు. ఈ పూటకు ప్రజల దృష్టి మరలిస్తే చాలు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజాసమస్యలపై ప్రశ్నించిన అయ్యన్నను తీవ్రవాదిని అరెస్టు చేసినట్లు లాక్కెళతారా? ప్రజా సమస్యల్ని ప్రశ్నించే హక్కు పౌరులకు లేదా?

### లక్షలాది ఎకరాలు దోచుకున్న వైసీపీ నేతలు

అధికారపార్టీ నేతలు గత మూడున్నరేళ్లలో లక్షలాది ఎకరాలు దోచుకున్నారు. అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నారు. విశాఖలో గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.40 వేల కోట్ల విలువైన ఆస్తుల్ని కబ్జా చేశారు. విశాఖలో విజయసాయిరెడ్డి, జగన్‌రెడ్డి ఏ స్థాయిలో భూ కబ్జాలకు పాల్పడుతున్నారో అక్కడి ఒకరో తరగతి పిల్లాడిని అడిగినా చెబుతారు. మరోవైపు ప్రజలకు చెందిన వేలాది ఎకరాల భూముల్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకున్నారు. ఆస్పత్రి, సర్క్యూట్ హౌస్ సహా అన్ని ప్రభుత్వ భవనాలూ తాకట్టు పెట్టేశారు. ఆ భూములు తాకట్టు పెట్టి తెచ్చిన అప్పులు ఏం చేశారు అని అయ్యన్న పాత్రుడు ప్రశ్నిస్తే తప్పా? సొంత జిల్లాలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నించడం నేరమా? అయ్యన్న చేస్తున్న ప్రజా పోరాటం ప్రజలు గుర్తిస్తున్నారనే అధికార మదం,దుగ్ధతో తప్పుడు కేసు పెట్టి వేధించడం మొదలు పెట్టారు.

అయ్యన్న పాత్రుడి ఇల్లు ఎంత విస్తీర్ణంలో ఉంది? రెండు సెంట్లు ఆక్రమించారని ఒక రిటైర్డ్ అధికారితో ఫిర్యాదు చేయించి, ఎలాంటి విచారణ లేకుండా అరెస్టుకు సిద్ధమైపోయారు. అసలు అది ఫోర్జరీ అనేందుకు మీ దగ్గరున్న ఆధారాలేంటి? రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కుల్ని హరించేలా అర్ధరాత్రి వేళ ఇంట్లోకి దూరి, హడావుడిగా లాక్కెళ్లిపోవడానికి ఈ పోలీసులు సిగ్గుపడాలి. ఏపీ పోలీసుల వైఖరిపై పదే పదే కోర్టు ప్రశ్నిస్తోంది. కక్షతో అరెస్టు చేస్తున్నారని చెబుతున్నారు. అయినా ప్రాథమిక హక్కుల్ని గౌరవించకుండా నడుచుకుంటున్నారు. వ్యవస్థల్ని నాశనం చేస్తూ వాటన్నిటినీ చేతుల్లోకి తీసుకుంటున్నారని అయ్యన్న పాత్రుడి కేసులో మరోసారి రుజువైంది.

వివేక హత్య, షర్మిల వాంగ్మూలం, భూ కబ్జాలు, హత్యలు, అత్యాచారాలు, ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకు బీసీ వర్గాల నుండి వచ్చిన వ్యక్తిని బలిచ్చాలనుకుంటున్నారు. 40ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి మచ్చ లేని వ్యక్తిని అవమానించాలనే ఉద్దేశ్యంతోనే అరెస్టు చేశారనేది స్పష్టమైంది. తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీలు, బీసీలు అంటే తెలుగుదేశం పార్టీ. బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అండగానిలిచింది తెలుగుదేశంపార్టీనే. మండల వ్యవస్థలో 20శాతం రిజర్వేషన్‌పెట్టాం. జిల్లా పరిషత్‌లలో 20శాతం రిజర్వేషన్ ఇచ్చాం. అక్కడ నుంచి ఎమ్మెల్యేలుగా,ఎమ్మెల్సీలుగా,ఎంపీలుగా రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఘనత తెలుగు దేశం పార్టీదే. బీసీలు టీడీపీ వెంటే ఉన్నారనే కక్షతో బీసీ నేతల్నే లక్ష్యంగా చేసుకుని అక్రమ అరెస్టులతో భయపెట్టాలనుకుంటున్నారు.

### దగాకు గురైన బీసీలు

అయ్యన్నను అరెస్టు చేస్తే, తన దుర్మార్గాలు పక్కదారి పట్టిందొచ్చు అని జగన్‌రెడ్డి అనుకుంటున్నారు. కానీ, ప్రజలు పిచ్చి వారు కాదని జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. జగన్‌రెడ్డీ నీ దిక్కుమాలిన పాలనపై ప్రజలంతా ఎంత వ్యతిరేకతతో ఉన్నారో నీకు కూడా తెలుసు, ఆ విషయాలను ఇలాంటి అరెస్టులు, అవమానాలతో పక్కదారి పట్టించలేరు. రాష్ట్రంలో 52శాతం ఉన్న బీసీ జనాభా జగన్‌రెడ్డి పాలనలో ఎంతలా నష్టపోయారో, ఎన్ని రకాలుగా దగాకు గురయ్యారో ప్రజలందరికీ తెలుసు. అయ్యన్న పాత్రుడి విషయంలో జగన్ రెడ్డి చర్యలు అత్యంత అమానవీయం, ప్రజాస్వామ్య విరుద్ధం. జగన్‌రెడ్డి దుర్మార్గ పాలనకు రాష్ట్రంలోని బీసీలంతా ఏకమై చెక్ పెట్టే రోజు దగ్గరలోనే ఉందని కళా వెంకట్రావు హెచ్చరించారు.

### బీసీ మంత్రికి స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే హక్కుందా?

బీసీలను మంత్రుల్ని చేశాం, కార్పొరేషన్ పదవులు ఇచ్చాం అంటున్నారు. అయ్యా జగన్‌రెడ్డీ, ఏ ఒక్క బీసీ మంత్రికైనా స్వతంత్రత ఉందా? స్వతంత్రంగా నిర్ణ యం తీసుకునే హక్కు ఉందా? నేతి బీరలో నెయ్యి ఉండదన్నట్లే, బీసీ మంత్రులకు అధికారం లేదనే సత్యం ప్రజలందరికీ తెలుసు. కార్పొరేషన్లకు మూడున్నరేళ్లుగా ఎంత బడ్జెట్ కేటాయించారో, ఖర్చు చేశారో సమాధానం చెప్పగలరా?

# చంద్రబాబుపై రాళ్ల దాడి హేయం

## జాతీయ అధికార ప్రతినిధి నజీర్

గుంటూరు (చైతన్యరథం), నవంబర్ 4: రాళ్లేస్తే భయపడి పారిపోవడానికి చంద్రబాబు పరదాల మాటున దాక్కునే పిల్లి కాదని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నజీర్ అహ్మద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుంటూరులో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో చంద్రబాబు కాన్వాయ్ పై వైసిపి మూకలు దాడి చేసిన విషయం తెలుసుకుని ఆయన స్పందిస్తూ ప్రజలు జగన్ ను తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయనే..పిచ్చి వేషాలు వేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం ఆసన్నమైంది. ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునే క్రమంలోనే ప్రతిపక్షాల నాయకులపై దాడులు చేస్తున్నారు. ఇటువంటి చర్యలు ముఖ్యమంత్రి నీచ సంస్కృతికి నిదర్శనం. పోలీసులను కీలు బొమ్మలుగా మార్చుకొని జగన్‌రెడ్డి రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు.



# మాజీ మంత్రి అయ్యన్నను ప్రముఖుల పరామర్శ

## నర్సీపట్నానికి పోటెత్తిన అభిమానులు



నర్సీపట్నం (చైతన్యరథం), నవంబర్ 4: తప్పుడు కేసులతో సిఐడి నిర్బంధానికి గురై కోర్టు ఆదేశాలతో విడుదలైన మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వస్థలమైన నర్సీపట్నం శుక్రవారం అభిమానులతో పోటెత్తింది. తమ అభిమాన నేతను పరామర్శించేందుకు కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి నేతల వరకు ఆయన ఇంటికి క్యూకట్టారు. శాసన మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ, తుని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యనమల కృష్ణుడు, ప్రత్తిపాడు టిడిపి ఇన్చార్జ్ వరుపుల రాజా, గోపాలపురం టీడీపీ ఇంచార్జ్ వెంకటపతి రాజు, పిఠాపురం ఇన్ చార్జి వర్మ, మాజీ ఎమ్మెల్యే పప్పల చలపతిరావుతో పాటు ఉత్తరాంధ్ర జిల్లా నాయకులు అయ్యన్నను పరామర్శించి సంఘీభావం తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోన్ లో అయ్యన్నను పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని వాకబు చేశారు. ఉమ్మడి విశాఖ జనసేన నాయకులు సందీప్ పంచకర్ల, కోన తాతారావు, పీవీఎస్ఎన్ రాజు, ఉషాకిరణ్ తదితరులు అయ్యన్నను పరామర్శించిన వారిలో ఉన్నారు.











# ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి గ్రామాల్లో చిచ్చు పెట్టాలని చూస్తున్నారు

**ఎవరైతే ప్రశ్నిస్తారో వారిపై మీద కేసులు పెడుతున్నారు • రెడ్డిపల్లి సబ్ జైలులో టీడీపీ నాయకుడు పరుశురామ్‌కు సునీత పరామర్శ**

రాప్తాడు (చైతన్యరథం), నవంబర్ 4: రాప్తాడు నియోజకవర్గంలోని గ్రామాల్లో వైసీపీ నాయకులు చిచ్చు పెట్టి పోలీసుల చేత టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టిస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామానికి చెందిన కురుబ పరుశురామ్ ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపిన విషయం తెలిసిందే.



జిల్లా జైలులో ఉన్న పరుశురామ్ ను శుక్రవారం మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. ఆత్మకూరు మండల నాయకులు పరుశురామ్ కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా జైలుకు వెళ్లారు. పరుశురామ్ కు పరామర్శ అనంతరం వారు మాట్లాడుతూ చేయని తప్పులకు గొడవల్లో ఇరికించి కుటుంబాలకు కుటుంబాల మీద కేసులు బనాయిస్తున్నారన్నారు.

మహిళల మీద కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. పోలీసులు కూడా ఇలా వ్యవహరించడం సరికాదన్నారు. యాలేరు గ్రామంలో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టీడీపీ నేతలను ఇలానే ఇబ్బంది పెడుతున్నారని.. ఇది సరైన చర్య కాదన్నారు. గ్రామాల్లో అందరూ ప్రశాంతంగా ఉండాలని కోరుకోవాలి కానీ.. వైసీపీ నాయకులు, ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఇలానే కక్షలు పెంచి ఏదో సాధిద్దామనుకుంటే ఆ కక్షలకే బలికాక తప్పదని శ్రీరామ్ హెచ్చరించారు.



## బత్తలపల్లి మండలంలో...

# పార్టీకి పూర్వ వైభవం రావాలి

- చిన్న చిన్న విభేధాలు, అపోహలు వీడండి
- ఎమ్మెల్సీ ఎన్నికలే దానికి పునాది కావాలి
- ఇప్పటినుంచే నాయకులు ఓటరు జాబితాపై దృష్టి పెట్టండి
- బత్తలపల్లి మండల నాయకులకు పరిటాల శ్రీరామ్ సూచన

రాప్తాడు (చైతన్యరథం), నవంబర్ 4: బత్తలపల్లి అంటే ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండేది.. కానీ కొన్ని తప్పిదాల వలన పార్టీకి కొంత ఇబ్బంది కల్గింది.. ఈ మండలంలో పార్టీకి మళ్లీ పూర్వ వైభవం వచ్చేలా నాయకులంతా పని చేయాలని ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికల మీద బత్తలపల్లి మండల నాయకులతో శ్రీరామ్ అనంతపురంలోని తన స్వగృహంలో సమావేశమయ్యారు. మండల నాయకులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, వివిధ విభాగాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బత్తలపల్లి మండలంలో పార్టీ కోసం ప్రాణం పెట్టి పనిచేసే కార్యకర్తలు ఉన్నారని..కానీ కొందరు చేసిన తప్పిదాల వలనపార్టీకి దూరంగా ఉన్నారని.. ఇలాంటి అపోహలన్నీ పోయేలా ప్రజలకు నమ్మకం కల్గేలా కష్టపడి పని చేయాలని పరిటాల శ్రీరామ్ సూచించారు. ముఖ్యంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి గెలుపు కోసం పని చేయాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదుకు 7వ తేది చివరకు గడువు ఉండేదని.. ఇప్పుడు మరో రెండు రోజులు పొడిగించారని శ్రీరామ్ అన్నారు. మండలంలో టీడీపీ సానుభూతి పరుల ఇళ్లలో పట్టభద్రుల చేత ఓటరు నమోదు చేయించే బాధ్యత మీదేనన్నారు. మరోవైపు సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఓటరు జాబితాలో తప్పిదాల మీద దృష్టి సారించాలన్నారు. ఓటరు జాబితా ప్రకారం ప్రతి ఇంటికి వెళ్ళి నకిలీ ఓట్లు ఏమైనా ఉన్నాయా అన్నది చూడాలన్నారు. అలాగే టీడీపీ సానుభూతిపరుల ఇళ్లలో ఓట్లు ఏమైనా తొలగించారా అన్నది చూడాలన్నారు. ఇప్పటి నుంచే ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటూ ఎన్నికలకు సమాయత్తం కావాలని సూచించారు. మరోవైపు పార్టీలో ఉన్న చిన్న చిన్న విభేధాలు వీడి ఐక్యంగా పనిచేయాలని శ్రీరామ్ నాయకులకు దిశానిర్దేశం చేశారు.

## వైసిపి నేతల చెప్పుచేతల్లో

# పోలీసు, రెవిన్యూ అధికారులు

**అన్నం పెట్టే రైతుల భూములు లాక్కోవాలని చూస్తున్నారు**

**కనగానపల్లిలో ఆత్మహత్యాయత్నం చేసిన రైతుకు పరిటాల సునీత పరామర్శ**



రాప్తాడు(చైతన్యరథం), నవంబర్ 4: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రశ్నించే వారిని పోలీసుల చేత అణిచివేయిస్తారని.. అన్నం పెట్టే రైతుల భూములను రెవెన్యూ అధికారుల ద్వారా లాకేస్తారని మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కనగానపల్లి మండలం కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆత్మహత్యాయత్నం చేసిన శ్రీధర్‌ను చెన్నేకొత్తపల్లిలో మాజీ మంత్రి పరిటాల సునీత పరిశీలించారు.

రామగిరి మండలం కలికివాండ్లపల్లికి చెందిన శ్రీధర్ భూమిని స్థానికంగా ఉన్న వైసీపీ నాయకుడు నకిలీ పత్రాలు సృష్టించి లాకేసే ప్రయత్నం చేశారన్నారు. దీనిని రైతులు అడ్డుకున్నా.. రెవెన్యూ అధికారులు శ్రీధర్ దే భూమి అని తేల్చినా.. ఆర్డీఓ పై ఒత్తిడి తెచ్చి భూమిని లాకేస్తున్నారన్న ఆవేదనతో రైతు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని సునీత అన్నారు. శ్రీధర్ ఈ విషయంలో ధైర్యంగా పోరాడాలని.. అయనకు మేము అండగా ఉంటామని పరిటాల సునీత భరోసా ఇచ్చారు. ఆర్డీఓ ఆర్డర్ ఇస్తే.. జేసీ కోర్టుకు వెళ్దామని ఎక్కడా ఆత్మస్థైర్యం కోల్పోవద్దని సూచించారు. మీకు పరిటాల కుటుంబం అండగా ఉంటుందని.. భూమి కోసం అవసరమైతే న్యాయ పోరాటం చేద్దా మన్నారు. రెవెన్యూ అధికారులు వైసీపీ నాయకులు చెప్పిందల్లా చేస్తూ రైతులకు అన్యాయం చేయడం సరికాదన్నారు. రాప్తాడు నియోజక వర్గంలో వైసీపీ నాయకుల భూ దాహానికి హద్దే లేకుండా పోయిందని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల భూములు లాకేయాలని చూస్తున్న వారంతా భవిష్యత్‌లో తగిన ప్రతిఫలం అనుభవిస్తారన్నారు.

# మళ్లీ ఇళ్ళ కరకట్ట కమల్ డైరక్షన్‌లో కూల్చివేతలు

- ఇప్పటం గ్రామంలో ఆళ్ళ రామకృష్ణారెడ్డి అరాచకం
- రాజకీయ కక్షతో ఇళ్ళ కూల్చివేతలు
- హైకోర్టు స్టే, బాధితులకు ఉపశమనం

తాడేపల్లి (చైతన్యరథం), నవంబర్ 4: మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తననిజస్వరూపాన్ని మరో మారు బయటపెట్టారు. తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా గత 30 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న పేదల ఇళ్ళను రోడ్డు విస్తరణ పేరుతో హఠాత్తుగా పొక్లయినర్లు రప్పించి కూల్చివేశారు. ఇళ్ళు కోల్పోతున్న బాధితులకు అండగా వెళ్ళిన టిడిపి, జనసేన నేతలను పోలీసులు అరెస్టు చేశారు. తాడేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు, మంగళ గిరి నియోజకవర్గ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు పఠాన్ జానీ ఖాన్, తాడేపల్లి మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగూర్‌వలి, తాడేపల్లి మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తురకా పీలియా, కొమ్మా జి కృష్ణబాబులను అరెస్ట్ చేసి దుగ్గిరాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



ఈ కూల్చివేతలపై జనసేన అధిష్టానం వేగంగా స్పందించింది. వెంటనే బాధితుల తరపున హైకోర్టును ఆశ్రయించగా, కూల్చివేతలపై కోర్టు స్టే విధించింది. ఇప్పటం గ్రామంలో కూల్చివేతలపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీవ్రంగా స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో కూల్చివేతలతో పాలన ప్రారంభించిన ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురై కూలిపోక తప్పదని హెచ్చరించారు. రెండురోజుల క్రితం తమపార్టీ నేత నాదెండ్ల మనోహర్ ఈ గ్రామాన్ని సందర్శించి, సభలో మాట్లాడుతున్న సమయంలో కరెంటుకట్ చేసి కుసంస్కారాన్ని చాటుకున్నారని దుయ్యబట్టారు. నిరాశ్రయులైన ఇప్పటం వాసులకు జనసేన అండగా నిలుస్తుందని తెలిపారు.

## వైసిపి అసమర్థపాలనను ఇంటికి సాగనంపుదాం

### బాదుడే బాదుడు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి



రాయచోటి టౌన్(చైతన్యరథం), నవంబర్ 4: రాష్ట్రంలో అసమర్థ పాలనను సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని 13.14వ వార్డులో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాష,పట్టణ అధ్యక్షులు రోనముల ఖాదర్ వలీ ల ఆధ్వర్యంలో జరిగిన బాదుడే,బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ఆయన వార్డులోని ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలు,అరాచకాలను గురించి ప్రజలకు వివరించారు.గడిచిన మూడేళ్లలో రాష్ట్రంలో సామాన్య ప్రజలకు,మహిళలకు రక్షణ లేకుండా పోయింద న్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి,అక్రమాలు పెరిగిపోయాయని,మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీలు, బస్సు ఛార్జీలు, చెత్త పన్ను, ఇంటి పన్ను విపరీతంగా పెంచేసి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో ఏ వర్గానికి ఎటువంటి ఉపయోగం లేకుండా పాలనను సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారని చెప్పారు.అలాగే వచ్చే ఏడాది మార్చి నెలలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి,వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.టిడిపి నేతలు కొట్టే చలపతి , పోలిరాజ్ ఫరీన్, అమావాస్య రెడ్డెయ్య ,గుడిబాటి సాయి ప్రతాప్ చంద్ర మౌళి , మహిళ నాయకురాలు లక్ష్మీ దేవి ,నజీర్ ఖాన్ , జాఫర్ ,జావిద్ ,హాజీ ,మంజూరు ,లోకేష్, సర్దార్ , రవి రెడ్డి,అబుంతుల్ల ,రామక్రిష్ణ గౌడ్ , సుభాన్ ,దుగ్గన పల్లి వెంకటరామిరెడ్డి , గన్ మెన్ రాజు ,బొట్టు రాజు, మున్నార్,అమీర్ ఖాన్, షారుక్, అబూబకర్ , రాము , తదితరులు పాల్గొన్నారు.




## రోజులు దగ్గరపడటం వల్లే ఇటువంటి చిల్లర చేష్టలు

### యువనేత వల్లూరి కిరణ్

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 4: ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రజాగ్రహానికి గురై ఇంటికి వెళ్లే రోజులు దగ్గరపడటం వల్లే ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు కాన్వాయ్ పై రాళ్ల వేయడం లాంటి చిల్లర చేష్టలకు పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ యువనేత వల్లూరి కిరణ్ మండిపడ్డారు. నందిగామలో చీకట్లో చంద్రబాబు కాన్వాయ్ పై రాళ్లు వేయడం మగతనమా అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్ధంగా తెలుగుదేశం పార్టీని ఎదుర్కోవడం చేతగా


# జాతీయం
# NATIONAL NEWS

# ముంబై జెజె ఆస్పత్రిలో 132 ఏళ్ల నాటి రహస్య సొరంగం



ముంబై,నవంబరు 4: ముంబైలోని జేజే హాస్పిటల్ ప్రాంగణంలో బ్రిటీష్ కాలం నాటి రహస్య సొరంగం బయటపడింది. నీటి లీకేజీని అరికట్టేందుకు తవ్వుతుండగా ఈ సొరంగం బయటపడింది. గ్రాంట్ మెడికల్ కాలేజ్, సర్ జేజే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌ను జేజే హాస్పిటల్స్ అని పిలుస్తారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అతి పురాతన ఆస్పత్రి ఇది. మొదట్లో మహిళలు, పిల్లలకు చికిత్సలు అందించిన వార్డు భవనాన్ని ఆ తరువాత నర్సింగ్ కాలేజీగా మార్చారు.

ఈ భవనం కింద 200 మీటర్ల పొడవైన సొరంగాన్ని రెండు రోజుల కిందట గుర్తించినట్లు ఆస్పత్రి అధికారులు తెలిపారు.దీని శిలాఫలకంపై 1890 అని ఉందని, దీనిని 132ఏళ్ల కిందట నిర్మించినట్లు భావిస్తున్నారు. సొరంగం విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు తెలియజేయడంతో ఆయన వెంటనే పురావస్తుశాఖ వారికి ఈ సమాచారాన్ని తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. 1845 నాటి ఈ చారిత్రక వైద్య కాలేజ్ భవనం కింద రహస్య మార్గం ఉండవచ్చని ఎప్పటి నుంచో ఊహాగానాలు వినవస్తున్నాయి. అప్పటి బొంబాయి గవర్నర్ సర్ రాబర్ట్ గ్రాంట్ 1835లో గ్రాంట్ మెడికల్ కాలేజీని ప్రారంభించారు. అయితే, అప్పట్లో ఈ కళాశాలకు అనుబంధంగా ఆస్పత్రి లేదు. తరగతి గదుల్లో క్లినికల్ మెడిసిన్ నేర్చుకునే అవకాశం లేనందున ఆస్పత్రి ఏర్పాటుకు జమ్‌షెడ్జీ జీజీబాయి లక్ష రూపాయల విరాళం ఇచ్చారు. తరువాత అది క్రమంగా అభివృద్ధి చెందుతూ వచ్చింది.



## గుజరాత్ ఆప్ సీఎం అభ్యర్థిగా ఇసుదాన్ గఢ్వి

న్యూఢిల్లీ, నవంబరు 4: గుజరాత్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా టీవీ యాంకర్‌గా పని చేసిన తమ పార్టీ జాతీయ కార్యదర్శి ఇసుదాన్ గఢ్వీ పేరును ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) శుక్రవారం ప్రకటించింది. ఇసుదన్ రాజకీయాల్లోకి రాకముందు జర్నలిస్టుగా, టీవీ యాంకర్‌గా పని చేశారు. ఆర్థికంగా సంపన్నవంతమైన టీవీ, రైతు కుటుంబానికి చెందిన నేత ఇసుదన్. గుజరాత్ లో దాదాపు 48 శాతం మంది టీవీలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ట్విటర్ లో ఒక వీడియో సందేశం పోస్టు చేశారు. " నేను మీ కుటుంబంలో సభ్యుడిని, మీ సోదరుడిని. నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. నేను మీకు పాఠశాలలు, ఆస్పత్రులు నిర్మిస్తాను. మీకు ఉచిత విద్యుత్ అందిస్తాను. మిమ్మల్ని అయోధ్యలోని రామాలయానికి తీసుకెళ్తాను" అని పేర్కొన్నారు.

## అమరావతి రాజధాని పిటిషన్లపై విచారణ 14కి వాయిదా

న్యూఢిల్లీ,నవంబరు 4: అమరావతి రాజధానిపై దాఖలైన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 14కు వాయిదా వేసింది. బెంచ్ కార్యకలాపాలు ముగిసే సమయంలో రైతుల తరపు న్యాయవాది వికాస్ సింగ్ ప్రత్యేకంగా అమరావతి అంశం ప్రస్తావించారు. అయితే, సోమవారమే విచారణ



చేపట్టాలని ప్రభుత్వ న్యాయవాది నిరంజన్‌రెడ్డి కోరారు. అంత అత్యవసరమని భావించినప్పుడు మార్చి 3న హైకోర్టు తీర్పు ఇస్తే, ప్రభుత్వం సెప్టెంబరులో సుప్రీంకోర్టుకు ఎందుకు వచ్చిందని ధర్మాసనం ప్రశ్నించింది. అమరావతి కేసును పూర్తిస్థాయిలో అధ్యయనం చేయడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపింది. 14న మాత్రమే విచారణ జరుపుతామని స్పష్టం చేసింది. కేసుపై సంక్షిప్త సమాచారం ఇస్తానని రైతుల తరపు న్యాయవాది నారిమన్ కోర్టుకు తెలిపారు. దీనికి న్యాయమూర్తి జస్టిస్ కేఎం జోసెఫ్ అంగీకారం తెలిపారు. త్వరితగతిన విచారించాలన్న ప్రభుత్వ విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది.

## మేం అధికారంలోకి వచ్చిన తరవాత అగ్నిపథ్ పథకం రద్దు

### కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ

కాంగ్రా, నవంబరు 4: తాము అధికారంలోకి వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం తెచ్చిన అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ హామీ ఇచ్చారు. హిమాచల్‌ప్రదేశ్ శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో జరిగిన రోడ్‌షోలు, బహిరంగ సభల్లో ఆమె ప్రసంగించారు. కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఏ హామీ ఇచ్చినా తప్పకుండా నెరవేస్తుందని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లో రైతుల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చామని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ హామీని నెరవేర్చామని గుర్తు చేశారు. అంతకు ముందు కాంగ్రాలోని జ్వాలా దేవి ఆలయాన్ని ప్రియాంకాగాంధీ దర్శించుకున్నారు.



అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి ప్రచారానికి బయలుదేరారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ కూడా ప్రియాంక వెంట ఉన్నారు.







రష్యాలో అధికారిక కార్యాలయాన్ని ప్రారంభించిన


# ప్రైవేట్ మిలిటరీ గ్రూప్ వాగ్నర్

సెయింట్ పీటర్స్‌బర్గ్, రష్యా: యుక్రెయిన్‌తో పాటు లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాలకు యోధుల సమూహాన్ని అందించే లక్ష్యంతో రష్యాలో ప్రైవేట్ మిలిటరీ గ్రూప్ వాగ్నర్ తన ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించింది. గతంలో రహస్యంగా ఉండే ప్రైవేట్ మిలిటరీ గ్రూప్ వాగ్నర్ శుక్రవారం రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో తన మొదటి అధికారిక ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు ఎఎఫ్‌పి వార్తాసంస్థ తెలిపింది. యుక్రెయిన్‌తో పాటు లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల్లో యోధులను సమూహాన్ని మోహరించే లక్ష్యంతో తాము ఈ సంస్థను స్థాపించినట్లు కంపెనీ కాంకర్డ్ సోషల్ మీడియా పేజీలో పేర్కొన్నారు. శుక్రవారం నాడు మెరిసే గాజు ముందరి బహుళ అంతస్తుల భవనంలో తెల్లటి వాగ్నర్ గుర్తుతో కార్యాలయం ఆరంభించారు. ముదురు ఊదారంగు దుస్తులలో ఉన్న వ్యక్తులు..బూడిద రంగు కారిడార్‌లలో తిరుగుతూ డ్రోన్‌లను ప్రదర్శించే ప్రయత్నను చూస్తున్నారు. వాగ్నర్ సెంటర్ యొక్క లక్ష్యం రష్యా యొక్క రక్షణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి కొత్త ఆలోచనలను రూపొందించడం, సౌకర్య వంతమైన వాతావరణాన్ని అందించడం. గతనెలలో మిస్టర్ ప్రిగోజిన్ తాను సమూహాన్ని స్థాపించినట్లు అంగీకరించి అనేక సంవత్సరాల పుకార్లకు ముగింపు పలికాడు. కొన్నేళ్లుగా వాగ్నర్ గ్రూప్ మాస్కో యొక్క విదేశీ ఆశయాలను సాకారం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నట్లు అనుమానించబడింది. అయితే ఇటు వంటి వార్తలను క్రెమ్లిన్ తిరస్కరించింది. ఉక్రెయిన్‌లో నిర్వహించిన దాడుల్లో వాగ్నర్ గ్రూప్ దళం, దాని నాయకుడు ప్రముఖ పాత్ర పోషించినట్లు వార్తలు వచ్చాయి.


అమెరికాలో 'టచ్ ఏ లైఫ్' ఆధ్వర్యంలో

# వరల్డ్ కైండ్‌నెస్ డే!

నవంబరు 19న
కాలిఫోర్నియాలోని
శాంతక్లారా కన్వెన్షన్ వేదిక




కాలిఫోర్నియా: మనకు తోచిన సాయంతో, మనసులో కాస్త దయుంటే సమాజంలో అసాధారణమైన మార్పు తీసుకురావచ్చనే నమ్మకంతో ఏర్పడిన సంస్థ 'టచ్ ఏ లైఫ్'. దాతలకు, కష్టంలో ఉన్న అవసరార్థులకు మధ్య వారధిగా నిలిచే టాల్ గివింగ్ యాప్ తో 'టచ్ ఏ లైఫ్' మొదలైంది. విద్యార్థులను సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దే టాల్ స్కాలర్స్ లో అనుభవజ్ఞులైన పరిజ్ఞానాన్ని పంచుకునే టాల్ లీడర్స్ అంతర్భాగంగా ఉంటారు. నిరంతరం స్ఫూర్తిదాయకమైన కథనాలు అందించే టాల్ రేడియో, యువతకు భరోసా కల్పించే టాల్ కెరీర్ హెల్ప్/శా% లాంటి విభాగాలెన్నో టాల్ ఫౌండేషన్ లో భాగంగా ఉన్నాయి. వీటితో పాటుగా, ఏటా 'వరల్డ్ కైండ్ నెస్ డే' ను ఘనంగా నిర్వహిస్తోంది టచ్ ఏ లైఫ్. ఈ ఏడాది నవంబరు 19న కాలిఫోర్నియాలోని శాంతక్లారా కన్వెన్షన్ సెంటర్లో వరల్డ్ కైండ్ నెస్ డే నిర్వహిస్తోంది 'టచ్ ఏ లైఫ్'. ఈ రోజు సామాజిక సమస్యల మీద అనుభవజ్ఞులతో చర్చా కార్యక్రమాలు, ప్రతిభావంతుల ఉపన్యాసాలు, సంగీత ప్రదర్శనలు, వివిధ సంస్థల స్టాల్స్, విద్యార్థుల బూట్ క్యాంప్ ఈ వేడుకల్లో భాగం కానున్నాయి.వీటితో పాటు సమాజం కోసం పాటుపడుతున్న అరుదైన వ్యక్తిత్వాలను గుర్తించి గౌరవించే టాల్ హీరో పురస్కారాలు ప్రత్యేక ఆకర్షణ కానున్నాయి. ఈ వరల్డ్ కైండ్ నెస్ డే లో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ ఉచితం.మరిన్ని వివరాల కోసం, ఎప్పటికప్పుడు తాజా సమాచారం కోసం www.touchalife.org చూడండి.


కరెంటు కట్ చేసి రాళ్ళు వేయిస్తావా ?
TV5
చంద్రబాబు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుకు గాయాలు
BHAGYALAXMI
Educational Services
ON THE PHONE
BIG
BREAKING
TV5
చంద్రబాబు లక్ష్యంగానే రాయి విసిరిన ఆగంతకుడు?
ON THE PHONE
BIG
BREAKING
ఎన్టీఆర్ జిల్లా: నందిగామలో ఉద్రిక్తత
ప్రజాదరణ చూసి భయపడ్డావా జగన్ రెడ్డి ?